05ATP06F_05ATP06F.qxd 06-09-2025 PM 11:14 Page 1



## కొనఉప్పలపాడులో మహిళా సాధికారికత సంకల్ప్ కార్యక్రమం



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదాబేగం

**యాడికి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని కోనఉప్పలపాడు గ్రామంలోని అంగన్‌వాడి-3 కేంద్రంలో శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ సాజిదాబేగం ఆధ్వర్యంలో మహిళా సాధికారికత సంకల్ప్ కార్యక్రమంపై అంగన్‌వాడి సిబ్బంది, గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వాటి ముఖ్య ఉద్దేశ్యం, లింగ వివక్షత, బాల్య వివాహాల నిరోధం చట్టం గురించి, వివిధ కళలకు సంబంధించి, ఆరోగ్యం, పోషకాహారం గురించి పూర్తిస్థాయిలో వివరించారు. మిషన్ శక్తి కార్యక్రమం భారత ప్రభుత్వం మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ద్వారా అమలు చేస్తున్న ప్రత్యేక మహిళా సాధికారికత పథకం అని దేశంలోని మహిళలకు రక్షణ సంక్షేమం సాధికారికత కల్పించడం, వివిధ మహిళా సంక్షేమ పథకాలను సమన్వయం చేసి ఒకే వేదికపై అందించడం దీని ముఖ్యఉద్దేశ్యమన్నారు. మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తాడిపత్రి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఈ నెల 2 నుండి 12వతేదీ వరకు పది రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సిడిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచు రామలక్ష్మమ్మ, ఉపాధ్యాయులు మురళి, సూపర్‌వైజర్ విజయకుమారి, మహాలక్ష్మి, అంగన్‌వాడి కార్యకర్తలు వాణిలత, పద్మావతి, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన అధికారులు

**యాడికి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు

మండలంలోని సుఫలా ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణాన్ని శనివారం రెవెన్యూ, వ్యవసాయాధికారులు తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా యూరియా ఎప్పుడు ఎక్కడ నుండి వచ్చింది. ఏ రైతులకు ఇచ్చినది, ఎంత ధరకు అమ్ముతున్నారో రికార్డులను పరిశీలించారు. సుఫల ఫర్టిలైజర్స్ ఎరువుల దుకాణంలో 290 బస్తాల యూరియా అందుబాటులో వుందని, మండలంలోని ఎరువుల దుకాణాల్లో అవసరం మేరకు యూరియా వుందని రైతులెవరూ కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు తెలిపారు. ఏ డీలర్ అయినా యూరియాను అధిక ధరకు అమ్మినా, స్టాకు పెట్టుకొని లేదని చెప్పినా అట్టి డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు తప్పనిసరిగా ఎరువులు కొన్న తర్వాత రశీదును తీసుకోవాలని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి మహబూబ్‌బాషా, డిప్యూటి తహశీల్దార్ శ్రీనివాసులు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కృష్ణప్ప, గ్రామ రెవెన్యూ అధికారి దామోదర్‌నాయుడు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వండి



తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

**యాడికి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఇవ్వాలని కోరుతూ శనివారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ప్రతాప్‌రెడ్డికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమిటీ సంఘం వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికి బస్టాండ్ పరిధి వేములపాడు ఆటో స్టాండ్ సమీపంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని వారు తహశీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కమిటీ సంఘం సభ్యులు శివప్రసాద్‌రాజు, శ్రీరాములు, రంగస్వామి, నాగేంద్ర, ఓబులేసు, ఓంప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సంకల్ప కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**యల్లనూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మంపల్లి హైస్కూల్‌లో శనివారం సంకల్ప కార్యక్రమంపై విద్యార్థులకు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజమణి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలను వివరించారు. అదేవిధంగా బాలల హక్కులు, చట్టాలపై వివరించి చెప్తూ 18 సంవత్సరాలలోపు అమ్మాయిలకు, 21 సంవత్సరాలలోపు అబ్బాయిలకు వివాహం చేయకూడదని, చేసుకుంటే వాటి వల్ల జరిగే పరిణామాలు గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం షఫీ, ఉపాధ్యాయులు వెంకటేష్, అంగన్‌వాడి టీచర్లు జయలక్ష్మి, సావిత్రి, జయలక్ష్మి, లక్ష్మీదేవి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఇస్తమ ప్రోగ్రాం



మహిళలకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

తాడిపత్రి పట్టణంలోని పాత ఈద్గాలో జె.సి ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం ముస్లిం మహిళలకు ఇస్తమ ప్రోగ్రాం నిర్వహించారు. అనంతరం ముస్లిం మహిళలకు భోజన వసతి కల్పించారు. ప్రభుత్వ ఖాజీ హయాత్ బాషా ఖాద్రీ ఫాతిహా చేసిన తరువాత హాజరైన వారికి భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మౌలానా దాదాబాష ఖాద్రి, మిలాద్ కమిటీ సభ్యులు వహబ్ బీడీ అయూబ్, టాటా హాజీ, గోరా, నూర్, కరీం ఆరిఫ్, ఫరూక్, ఉస్మాన్, రసూల్, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి కార్యకర్తలను పరామర్శించిన ఆలూరు సాంబశివారెడ్డి

**పుట్లూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



వైసిపి కార్యకర్తను పరామర్శిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

మండలంలోని వైసిపి కార్యకర్తలను వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్ఆర్ఐ కోఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి శనివారం పరామర్శించారు. ఇందులో భాగం గా అరకటవేముల గ్రామ ంలో వైసిపి నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి భార్య అమరావతి అనారోగ్యం తో ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. అలాగే సూరేపల్లి గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త నాగశేఖర్ అనారోగ్యంతో చికిత్స చేయించుకుని ఇంటిలో విశ్రాంతి తీసుకుంటున్న అతన్ని కలిసి పరామర్శించి ధైర్యం చెప్పారు. ఓబులాపురం గ్రామానికి వెళ్లి జిల్లా కార్యదర్శి రమణాయాదవ్ తండ్రి కిష్టయ్యను పరామర్శించి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకున్నారు. కుమ్మనమలలో వినాయకచవితి నిమజ్జన సందర్భంగా గాయపడిన కార్యకర్తలు శ్రీనివాసులు, నాగార్జునలను కలిసి వారి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. వెంగన్నపల్లి గ్రామంలో బైక్ ప్రమాదంలో మరణించిన కార్యకర్త సుధాకర్‌రెడ్డి కుటుంబాన్ని ఆలూరు సాంబశివారెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. కుటుంబానికి భరోసా కల్పిస్తూ ఎల్లప్పుడూ అండగా వుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పంట పొలాలను పరిశీలించిన ఏఓ

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



పంట పొలాన్ని పరిశీలిస్తున్న ఏఓ ఆంజనేయులు

తాడిపత్రి మండలం చిన్న పల్లి, తాతగారిపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన పంట పొలాలను మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ తప్పని సరిగా ఈ పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ పంట చేయించుకోని యెడల జరుగు నష్టాల గురించి రైతులకు తెలియచేశారు.

## రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన ఏడిఏ

**తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



రైతు సేవా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఏడిఏ, ఏఓలు

తాడిపత్రి మండలం వెంకటరెడ్డిపల్లిలోని రైతు సేవా కేంద్రాన్ని శనివారం ఏడిఏ రవి సందర్శించారు. ఇందులో భాగంగా యూరియా తనిఖీలు నిర్వహించారు. అంతేకాకుండా ఒక రైతుకు రెండు బ్యాగులు మాత్రమే ఇవ్వాలని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌కు సూచించారు. అంతే కాకుండా మొక్కజొన్న, వరి వేసిన రైతులకు మాత్రమే మొదటి విడత పంపిణీ చేయాలని ఏడిఏ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఆంజనేయులు, టెక్నికల్ ఏఓ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఏఈఓ విశ్వేశ్వరి పాల్గొన్నారు.

## లింగమయ్యను పరామర్శించిన సిపిఐ నాయకులు



బుల్లెట్ లింగమయ్యను పరామర్శిస్తున్న సిపిఐ నాయకులు

**పెద్దపప్పూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండలంలో చాగల్లు గ్రామానికి చెందిన రాష్ట్ర వాల్మీకి సేవా సంక్షేమ సంఘం బుల్లెట్ లింగమయ్యను శనివారం సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి టి.రంగయ్య, పెద్దపప్పూరు సిపిఐ మండల కార్యదర్శి చింత పురుషోత్తం, సిపిఐ తాడిపత్రి మండల కార్యదర్శి నాగరంగయ్యలు పరామర్శించారు. ఆరోగ్యంపై యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసపురం బయన్న వాల్మీకి, సంజీవనం బయన్న, కాశి వాల్మీకి, శివ వాల్మీకి, రాజేష్ వాల్మీకి, రాము వాల్మీకి, చిన్న వాల్మీకి, తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీలను వంచించిన కూటమి ప్రభుత్వం

**- మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్**



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న సైఫుల్లా బేగ్

**అనంతపురం సిటీ, సెప్టెంబర్ 5 ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో మైనార్టీలకు అనేక హామీలను గుప్పించి అధికారంలోకి రాగానే కూటమి ప్రభుత్వం మైనార్టీలను వంచించిందని వైసిపి మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సైఫుల్లా బేగ్ విమర్శించారు. జిల్లా వైసిపి కార్యాలయంలో శనివారం ఆయన మైనార్టీలతో కలిసి విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ఎన్నికల సమయంలో మైనార్టీలకు రెట్టింపు సంక్షేమాన్ని అందిస్తామని కూటమి నేతలు మైనార్టీలకు హామీలు ఇచ్చి ఓట్లు వేయించుకున్నారన్నారు. అయితే మసీదుల్లో పని చేస్తున్న మౌజాం, ఇమాములకు వైసిపి ప్రభుత్వంలో రూ.10వేలు, రూ.5వేలు గౌరవ వేతనం అందించేదన్నారు. గత 11 నెలలుగా వారికి గౌరవ వేతనం అందడం లేదన్నారు. అదే విధంగా దుల్హాన్ పథకంతోపాటు అనేక పథకాలను అందిస్తామని ఏ ఒక్కటి అమలు చేయలేదని ఆరోపించారు. హామీలను అమలు చేయకుండా సూపర్ సిక్స్- సూపర్ సక్సెస్ అంటూ అసత్యపు ప్రచారాలను కూటమి నేతలు చేసుకుంటున్నారని విమర్శించారు. మైనార్టీ సమస్యలపై రాష్ట్ర అధ్యక్షులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు అన్ని జిల్లా కలెక్టర్ల కార్యాలయాల ఎదుట మైనార్టీ విభాగాల ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టి కలెక్టర్లకు వినతిపత్రం అందించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా అనంతపురం వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచనల మేరకు ఈ నెల 8న జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వైసిపి మైనార్టీ విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మైనార్టీ పెద్దలు, మైనార్టీ సంఘాల నేతలు కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో పలువురు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మంగళవారంలోపు రైతు సేవా కేంద్రాలకు మరింత యూరియా

**శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండలపరిధిలోని శింగనమల, రాచేపల్లి, కొరివిపల్లి, ఉల్లికల్లు రైతు సేవా కేంద్రాలకు 12 మెట్రిక్ టన్నుల చొప్పున మొత్తం 48 మెట్రిక్ టన్నులు యూరియా ఏపి మార్క్‌ఫెడ్ అనంతపురం వారు డిసిలు రడీ చేశారని మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన పత్రికా ప్రకటన విడుదల చేస్తూ మంగళవారం లోపు ఆయా రైతు సేవా కేంద్రాలకు మరింత యూరియా చేరుకుంటుందని రైతులకు తెలియజేశారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

తూర్పునడంపల్లి పరిధిలోని పాఠశాల సముదాయం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, కాంప్లెక్స్ చైర్మన్, ఏ వెంకటేశ్వర్లు అధ్యక్షతన మరియు కమ్మ గుట్ట పల్లి ప్రధానోపాధ్యాయుడు ప్రతాప్ సార్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ నిర్వహించడం జరిగినది.ఆ సముదాయంలో పనిచేస్తున్న ప్రాథమికోన్నత పాఠశాల జౌకల లో పనిచేస్తున్న ఇ. కమలమ్మమేడంగారిని, గంగినాయన పల్లి ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న వీరారెడ్డి సార్ గారిని, మండల ప్రాథమిక పాఠశాల కమ్మ గుట్టపల్లిలో పనిచేస్తున్న మదన్ ప్రతాప్ సార్ గారిని, ప్రాథమిక ఉన్నత పాఠశాల గౌకనపేట లో పనిచేస్తున్న టోపీ వలి సార్ గారిని గుర్తించి , వారికి సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వి. మురళి, సురేంద్ర, మహేష్, రమేష్, ఓబుల్ రెడ్డి, మోహన్ కుమార్, రాణా ప్రతాప్, మహేశ్వర్ రెడ్డి మరియు రామాంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల ఆకస్మిక తనిఖీ



ఎరువుల దుకాణాలను తనిఖీ చేస్తున్న అధికారులు

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను డిప్యూటీ తహసిల్దార్ శారద, ఏఎస్ఐ కిషోర్ రెడ్డి, మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులకు నాణ్యమైన ఎరువులు అందేలా చూడటమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. యూరియా అందుబాటులో ఉందా లేదా అని పరిశీలించి ఎక్కడ స్టాక్ నిల్వలు గాని వ్యత్యాసాలు గాని లేనట్లు వారు తెలిపారు. తదుపరి షాపుల్లో స్టాక్ బోర్డు పట్టికను రోజు రాయాలని, షాపుల్లో ఏ రోజుకు ఆ రోజు ఎంత స్టాక్ అమ్మకాలు జరిపితే అదే రోజు ఆన్లైన్ డిబిటి పూర్తి చేయాలని సూచించారు. అలాగే ప్రస్తుతం నిల్వ ఉన్న స్టాక్‌కి స్టాక్ రిజిస్టర్ లో ఉన్న ఎంట్రీ రెండు సమానంగా ఉన్నాయని తెలియజేశారు. తనిఖీ సందర్భంగా గడువుతీరిన ఎరువులు, అధిక ధరలకు అమ్మకాలు జరుగుతున్నాయా అనే అంశాలపైన సమీక్షించారు. లైసెన్స్ నిబంధనలు పాటించాలని లేనిచో దుకాణాలపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రైతులు ఎరువులు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా బిల్ తీసుకోవాలని అనుమానస్పదమైన ఎరువుల గుర్తించి వెంటనే అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ ఆకస్మిక తనిఖీల ఫలితంగా రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు అందే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వ్యవసాయ అధికారులతో పాటు ఎరువుల దుకాణదారులు పాల్గొన్నారు.

**ఎస్‌టియు ఆధ్వర్యంలో**

## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు



గురువులను సన్మానిస్తున్న దృశ్యం

**నంబులపూలకుంట, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

ఎస్టీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంఆర్‌సి భవనంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించి పిల్లలను భావి భారత పౌరులుగా, విద్యావంతులుగా ఉన్నత స్థానాలకు ఎదిగేలా తీర్చిదిద్దడంలో గురువులు శక్తి వంతెన లేకుండా కృషి చేస్తారని తెలిపారు. తరగతి గదే దేవాలయం గురువులే దైవంగా భావించే మన సమాజంలో సమాజ నిర్మాతలు గురువులేనన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్‌ను ఆదర్శంగా తీసుకొని పేద పిల్లల విద్యాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. అనంతరం వృత్తి నందు అంకితభావంతో పనిచేసి విద్యార్థుల అభ్యున్నతికి పాటుపడిన ప్రధానోపాధ్యాయులు మోహన్ రెడ్డి, ఉపాధ్యాయులు సుదర్శన్ గోపాల్, జ్యోతి, రెడ్డప్ప, రవీందర్ రెడ్డి, హాబీబుల్లా, పురుషోత్తం రెడ్డి, రామ్మోహన్, లాలు, సులేమాన్, ఆర్. రామ్మోహన్, అయేషా, అనసూయ, శ్రీదేవి, సాయి లీల తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు ధనంజయ రెడ్డి, సందీప్, కాసిం సాహెబ్, వెంకట రమణారెడ్డి ముసిర్ అహ్మద్, వరలక్ష్మి, వహీదా, తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కార్యాలయం నందు తనిఖీ

**నల్లచెరువు సెప్టెంబర్ 6. ప్రభాతవార్త**



రిజిస్టర్లు తనిఖీ చేస్తున్న డివిజనల్ అధికారి వెంకటరత్నం

నల్లచెరువు మండల అభివృద్ధి కార్యాలయం నందు శనివారం డివిజనల్ అధికారి వెంకటరత్నం కార్యాలయ రిజిస్టర్ లను తనిఖీ చేశారు మండల సచివాలయం అభివృద్ధి పనులపై సచివాలయ సిబ్బందికి వివరణ అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ లో ఉన్న పనుల పై వేగవంతం చేయాలని సచివాల సిబ్బంది సమయపాలన పాటించాలని అధికారులకు సూచించారు ఎంపీడీవో రఘునాథ్ గుప్తా. ఏవో రామకృష్ణ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## నివాళులు అర్పించిన వైఎస్సార్ సీపీ నాయకులు

**నల్లచెరువు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండలం పరిధిలోని దేవిరెడ్డి పల్లికి చెందిన వైఎస్సార్ సీపీ నేత ఖాసీం కుమార్తె మెహతాజ్ భర్త చేతిలో శుక్రవారం రాత్రి. గాండ్ల పంటలో దారుణ హత్యకు గురైంది. శనివారం దేవిరెడ్డి పల్లిలో దహన సంస్కారాలు నిర్వహించారు. నల్లచెరువు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మొండెం రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు నరసింహా రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ ఆనంద్ రెడ్డి, ఎంపిటిసి రామ మూర్తి, సింగల్ విండో మాజీ డైరెక్టర్ ఆదిమూర్తి కార్యదర్శి లక్ష్మి పతి,చెన్న కేశవ రెడ్డి తో పాటూ గ్రామానికి వెళ్లి మెహతాజ్ మృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. నేడు దేవిరెడ్డి గ్రామానికి కదిరి సమన్వయకర్త బిఎస్ మక్బూల్ అహ్మద్. విచ్చేసి వైఎస్సార్ సీపీ నేత ఖాసీం ను పరామర్శించనున్నట్లు మండల కన్వీనర్ రవికుమార్ రెడ్డి తెలిపారు..

## తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణను కలిసిన అమడగూరు బిజెపి నాయకులు



ఎమ్మెల్యేను కలిసిన బిజెపి నాయకులు

**అమడగూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

అమడుగూరు బిజెపి నాయకులు శనివారం తణుకు ఎమ్మెల్యే రాధాకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. పుట్టపర్తి నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతమైన అమడుగూరు మండలాన్ని కూటమిలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్‌కళ్యాణ్, బిజెపి నాయకుల ఆధ్వర్యంలో అభివృద్ధి చేసే బాటలో నడిపించాలని, అమడగూరును సస్యశ్యామలంగా తీర్చిదిద్దాలని రాధాకృష్ణతో పాటు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డిని కోరినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు గంగాధర్, జనరల్ సెక్రెటరీ హరికృష్ణగౌడ, సోషల్ మీడియా జ్యోతిప్రసాద్, కొండమరాజు, మేకల శ్రీనివాసులు, మండల అధ్యక్షుడు రాంశెట్టి వేమనారాయణ, భాస్కర్‌రెడ్డి, పుట్టపర్తి అధ్యక్షులు సురేంద్రబాబు, పుట్టపర్తి పట్టణ అధ్యక్షులు కళ్యాణ్‌కుమార్, సుదర్శన్, సునీల్ వైట్ల, స్వామి, సామకోటి ఆదినారాయణ, గీతమ్మ, రవి, నల్లమాడ ఆంజనేయులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంకల్ప కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న సిడిపిఓ

**అమడగూరు, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

సంకల్ప కార్యక్రమంపై మండలంలోని గుండువారిపల్లి వద్ద వున్న కెజిబివి పాఠశాలలోని విద్యార్థినిలకు శనివారం ఐసిడిఎస్ సిడిపిఓ గాయత్రి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ బాలికలు గుండె ధైర్యం రావాలంటే విద్య చాలా ముఖ్యమని, విద్యతో పాటు ఉద్యోగాలు, చట్టాలు, న్యాయాలు మనకు తోడుగా ఉంటాయని, సమాజంలో కొంతమందికి విద్య, ఉద్యోగం, అధికారం వారితో పంచుకుంటామని ప్రతి బాలిక మంచి పౌష్టికాహారం తీసుకొని ఆరోగ్య జాగ్రత్తలు చూసుకోవాలన్నారు. బాలికలు కృషి పట్టుదలతో ప్రతి తల్లిదండ్రులు తమపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఉన్నతమైన స్థానానికి వెళ్లాలని కుటుంబ బాధ్యతలు ప్రత్యేకంగా దృష్టిలో పెట్టుకొని కష్టపడి చదివి గురువులకు తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సిడిపిఓ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి అపర్ణ, ఐసిడిఎస్ సూపరవైజర్ గంగాదేవి, కెజిబివి సూపర్‌వైజర్ వెంకటరమణమ్మ, ఐసిడిఎస్ సిబ్బంది, కెజిబివి సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## బిఎస్‌పి నుంచి జనసేన పార్టీలోకి చేరిక



పార్టీలోకి చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తున్న జనసేన నాయకులు

**కదిరి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన బిఎస్పీ పార్టీ నాయకులు శనివారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బిఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఇర్ఫాన్, జిల్లా మాజీ ఉపాధ్యక్షులు మురళీగౌడ్, కార్యకర్తలు సమీమా, పుష్ప, సురేష్, రెడ్డప్ప, బేగం, అనురాధ, కృష్ణ, నసీమాలకు జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ భైరవ ప్రసాద్ అహుడా చైర్మన్ టి.సి.వరుణ్‌ల ఆధ్వర్యంలో పార్టీ కండువాలను కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాన్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీలో చేరామని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి, కృష్ణ, సుంకర శ్రీనివాస్, చింత సురేష్, నియోజకవర్గంకు చెందిన మండల కన్వీనర్లు పాల్గొన్నారు.

## వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని కాపాడండి

**-నల్ల బ్యాడ్జీలతో నిరసన ఉద్యోగులు నిరసన**



నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన అనంతరం ఇన్‌చార్జ్ మేనేజర్‌కు వినతి పత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగ సంఘం నాయకులు

**అనంతపురం సెప్టెంబరు 06 ప్రభాతవార్త**

గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మ గౌరవాన్ని కాపాడాలని కోరుతూ నగరపాలక సంస్థ ఎదుట శనివారం నల్లబ్యాడ్జీలు ధరించి నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మేము ప్రభుత్వ ఉద్యోగులమని, ప్రభుత్వ బానిసలము కాదని, ఇంటింటి క్లస్టర్ విధులను కేటాయిస్తూ విధులు నిర్వర్తించాలని ప్రభుత్వం జిఓ విడుదల చేయడం హేయమైన చర్య అని సంఘం నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వం అందజేయాల్సిన రెండు ఇంక్రిమెంట్స్, పెండింగ్ అరియర్స్, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదోన్నతులు కల్పించకుండా కొత్త సమస్యలు సృష్టించిదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగుల పట్ల చులకన భావనతో వ్యవహరిస్తే తాము సహించేది లేదని, ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే భవిష్యత్‌లో ఆందోళన ఉధృతం చేస్తామని సంఘ నాయకులు హెచ్చరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు ఇప్పటివరకు శాంతియుతంగా ఆందోళన నిర్వహించి ప్రభుత్వానికి వినతులు చేశామని, చేతకాని తనంగా భావిస్తే భవిష్యత్తులో ఆందోళనలు తీవ్ర తరం చేస్తామని, అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ంటుందని వారు హెచ్చరించారు. అనంతరం ఇన్‌చార్జ్ మేనేజర్ ఖయ్యూమ్‌కు వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల జెఏసి జిల్లా నాయకులు డి.సుధాకర్, వి.లక్ష్మీనారాయణ, యు.మల్లికార్జున, రామకృష్ణ, చీరాల చంద్ర, శివశంకరయ్య, వరప్రసాద్, వీరనారప్ప, వినయ్, ముత్యాలరాజు, హనుమంతు, విద్యాసాగర్‌రెడ్డి, విమల, మౌలాలమ్మ, పర్వతరెడ్డి, తేజశ్రీ, ఆదినారాయణ, హరినాథ్‌రెడ్డి, కనకదుర్గ తదతరులు పాల్గొన్నారు.

06ATP27_06ATP27.qxd 06-09-2025 PM 11:23 Page 1



## వైభవంగా లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



లక్ష్మినరసింహస్వామి ప్రాకారోత్సవం దృశ్యం

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రం పెన్నహోబిళం లక్ష్మినరసింహ స్వామి ఆలయంలో స్వస్తిశ్రీ విశ్వావసు నామ సంవత్సరం భాద్రపద చతుర్ధశి శనివారం సాయంత్రం లక్ష్మినరసింహ స్వామి పల్లకీ ఉత్సవం వైభవంగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి సి.ఎన్. తిరుమలరెడ్డి ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత నృసింహస్వామి ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిగా ప్రధానాలయం చుట్టూ ప్రాకారోత్సవం నిర్వహించారు. క్షేత్రం నుండి నీరు పారుతుండటంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు, పర్యాటకులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకొని నీటి జలపాతాల అందాలను తిలకిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 'సంకల్ప్-హెచ్ఈడబ్ల్యూ' కార్యక్రమం

-విద్యార్థినులకు చట్టాలు, వివిధ అంశాలపై అవగాహన

ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా బాలల సంరక్షణ సోషల్ వర్కర్ టి.వెంకట్‌కుమార్

ఉరవకొండ పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'సంకల్ప్-హెచ్ డబ్ల్యూ ఈ' (హెల్త్, ఎడ్యుకేషన్ అండ్ వెల్ బీయింగ్) కార్యక్రమం జరిగింది. ఐసీడీఎస్ సీడీపీవో డాక్టర్ బి.ఎన్. శ్రీదేవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలల సంరక్షణ సోషల్ వర్కర్ టి.వెంకట్ కుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి పాల్గొని విద్యార్థినులకు ఆరోగ్యం, పోషణ, విద్య, యువత అభివృద్ధి, హెల్ప్‌లైన్ నంబర్లు 100, 104, 181, 1098, పోక్సో యాక్ట్, పీసీ పీఎన్‌డీటీ యాక్ట్, మహిళా శక్తి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులో పెళ్లి చేసుకుంటే జరిగే అనర్థాలు గూర్చి వివరిస్తూ అమ్మాయిలకు 18 సంవత్సరాలు, అబ్బాయిలకు 21 సంవత్సరాలు వయసు నిండిన తరువాతే పెళ్లి జరుగాలన్నారు. అంతకు మునుపే పెళ్లి చేసుకుంటే చట్టపరంగా రెండు సంవత్సరాలు జైలుశిక్ష, లక్ష రూపాయలు జరిమానా విధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఆరోగ్య కార్యకర్తలు శ్వేతనాగు, ధనలక్ష్మి, గాయత్రి, జ్యోతి, ఎంఎల్ హెచ్‌పీ శమంతకమని, ఆశా కార్యకర్త త్రివేణి తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం

## సూపర్ సిక్స్-సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

అగళి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి కామరాజు

ఈ నెల 10వ తేదిన అనంతపురంలో జరిగే సూపర్ సిక్స్, సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పిటిసి ఉమేష్, ఎంపిపి రేణుకా కావరాజు కోరారు. అగళి కమ్మారు భవనం వద్ద మండలంలోని నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలెండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ, డిఎస్సీలను విడుదలచేసి టీచర్‌పోస్టులను భర్తీచేయడం, పెన్షన్‌ను పెంచడం లాంటివి ప్రజలకు చేరవేశామని, ఆ విషయాన్ని ప్రజలకు చేరవేయాల్సిన బాధ్యత ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నారని చేసిన పనులను సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 10వ తేది అనంతపురంలో జరిగే సభలో వివరిస్తారని, అత్యధికంగా నాయకులు, కార్యకర్తలు, బిజెపి, జనసేన నాయకులు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ తిప్పేస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ కెంచు యాదవ్, మాజీ ఎంపిపి బసవరాజు, కోక్లస్టర్ శివన్న, మాజీ ఎంపిపి నరసింహప్ప, సర్పంచు నరసింహమూర్తి, సింగిల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు నారాయణప్ప, షౌకతలి, శివలింగప్ప, మల్లిక, జయరామ్, హనుమప్ప, శివన్న, దళపతి, రమేష్, భూతరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేటి మధ్యాహ్నం నుండి స్వామివారి సేవలు బంద్

అమరాపురం సెప్టెంబరు 6 ప్రభాతవార్త



మండల పరిధిలో పవిత్ర పుణ్యక్షేత్రమైన హేమావతి హేంజేరు సిద్దేశ్వర స్వామి దేవాలయం ఆదివారము చంద్ర గ్రహణము ఉన్న సందర్భంగా మద్యాహ్నం 1 గంట నుండి ప్రధాన ద్వారాలను మూసివేయబడునని దేవాలయ కార్యనిర్వాహణ అధికారి బి నరసింహరాజు, దేవాలయ కమిటీ ఛైర్మన్ కరేగౌడ్ లు తెలిపారు. భక్తులకు పునర్ దర్శనం 8వతేదీ సోమవారము తెల్లవారు జామున 5గంటలకు స్వామి వారి సంప్రోక్షణ అనంతరముఅభిషేకాలుదర్శనం కల్పించబడునని, కావున భక్తులు పై విషయాన్ని గమనించవలసినదిగా వారు కోరారు.

## నేడు అన్నదాత పోరు పోస్టర్ల విడుదలకు తరలిరండి

అమరాపురం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

వైకాపా అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్, హిందూపురం పార్లమెంటు పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, పర్యవేక్షణలో నియోజకవర్గ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్పల ఆధ్వర్యంలో ఉదయం 930 గంటలకు అమరాపురం పట్టణంలో ఉన్న వైయస్సార్ విగ్రహం వద్ద అన్నదాత పోరు" కార్యక్రమం పోస్టర్లు ఆవిష్కరణ నిర్వహించబడునని వైకాపా మండల కన్వీనర్ త్రిలోక్నాథ్ తెలిపారు.కావున మండలంలోని రాష్ట్ర నాయకులు, ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, సర్పంచులు,ఎంపీటీసీలు, పంచాయతీ కన్వీనర్లు, మరియు సభ్యులు, పంచాయతీల అనుబంధ కమిటీ కన్వీనర్లు, మరియు సభ్యులు, పంచాయతీ ఇంచార్జీలు, మండలంలోని మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ డీలర్లు, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మండలంలోని నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

## సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు

బత్తలపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



ఎంపీడీఓ నరసింహనాయుడుకు వినతి పత్రం అందజేస్తున్న సచివాలయ ఉద్యోగులు

ప్రతి ఇంటికి తిప్పితూ సచివాలయానికి పెద్ద వాలంటీర్గా చేసి మా ఆత్మ గౌరవాన్ని కింద పరచేలా, దెబ్బతీసేలా చేస్తున్నారని గ్రామ సచివాలయ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. శనివారం ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సచివాలయ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలు ధరించి, ఎంపీడీఓ కార్యాలయానికి చేరుకుని ఎంపీడీఓ నరసింహనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయ ఉద్యోగులు మాట్లాడుతూ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఆత్మగౌరసమస్యకు కారణంఅవుతున్న వాలంటీర్ విధులను బహిష్కరిస్తున్నామన్నారు. గ్రామవార్డు సచివాలయఉద్యోగులు ఈనెల 5వతేదీన అధికారికంగా విడుదల చేసిన ఆదేశాలకు సంబంధించి ఆవేదన వ్యక్తం చేస్తూ మా నిరసనను మండలంలోని 11 సచివాలయాల ఉద్యోగులు తరుపున ప్రభుత్వానికి విన్నవించుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తలపెట్టిన ప్రతి సర్వేని సచివాలయ ఉద్యోగులు క్రమం తప్పకుండా మా శక్తి సామర్థ్యాలను మించి సమయపాలనను పక్కన పెట్టి ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటూ ఇప్పటి వరకు సర్వేలు చేస్తూ వచ్చామన్నారు. అయితే ప్రభుత్వం రోజు రోజుకు మాపై సర్వేల రూపంలో అధిక భారాన్ని మోపుతోందన్నారు. ప్రతి ఇంటికి తిప్పుతూ సచివాలయానికి పెద్ద వాలంటీర్ గా చేసి మా ఆత్మగౌరవాన్ని కించపరిచేలా, దెబ్బతీసేలా మాపై సర్వేల రూపంలో ప్రభావం చూపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశాడు. కావున మా అందరి ఆవేదనను, అత్మగౌరవాన్ని ఎంపీడీఓదృష్టికి తీసుకువచ్చామని, వారిద్వారా ప్రభుత్వానికి, పైఅధికారులకు సమస్యలను తెలియజేస్తారని ఆశిస్తున్నామన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో మండలంలోని 11గ్రామసచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

## స్వామిత్ర సర్వే ప్రారంభం

బత్తలపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



స్వామిత్ర సర్వేలో భాగంగా కొలతలు వేస్తున్న అధికారులు

భూ వివాదాల తలెత్తకుండా ప్రజలకు చెందిన ఆస్తులపై వివరాలను సేకరించేలా చేపట్టిన స్వామిత్ర సర్వేను అధికారులు చేపట్టారు. శనివారం మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో స్వామిత్ర సర్వేను అధికారులు పకడ్బందీగా చేపట్టారు. ఈ సందర్భంగా ఉప ఎంపీడీవో క్రిష్టప్ప మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు చెందిన ప్రతి ఆస్తిపై ఖచ్చితమైన వివరాలను సేకరించే క్రమంలో అధికారులు ఇంటింటికీ వెళ్లి సర్వే చేపడుతున్నారని ఆయా గ్రామాలకు అధికారులు వచ్చినప్పుడు ప్రజలు భూ సమాచారాన్ని ఖచ్చితమైన వివరాలను తెలుపుతూ సహకరించాలన్నారు. స్వామిత్ర సర్వే ద్వారా భూస్వామ్య హక్కులకు స్పష్టతతో పాటు భవిష్యత్తులో ఎటువంటి భూవివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కిష్టప్ప, సంజీపురం పంచాయతీ సెక్రటరీ భాస్కర, ఇంజనీరింగ్ అసిస్టెంట్ జగన్ తదితరులు గ్రామస్తులకు స్వామిత్ర సర్వేపై అవగాహన కల్పించారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

శ్రీ సత్య జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు పొందిన వారిని ఎస్ టి యు ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. మంగళకర ఎడ్యుకేషన్ సొసైటీ ప్రాంగణంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు పొందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సహాయకులు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను స్టేట్ టీచర్ యూనియన్( ఎస్ టి యు) ఆధ్వర్యంలో ఎస్టియు ప్రధాన కార్యదర్శి కోనంకి చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి గవ్వలరామ్మోహన్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు చంద్రశేఖర్ ,రామ్మోహన్లు మాట్లాడుతూ సమాజంలో అత్యున్నత పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, విద్యార్థుల అభివృద్ధికి నిస్వార్థంగా సేవ చేసే ఉపాధ్యాయులు చిరస్మరణీయులు అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులైన జగదీష్ కుమార్, వెంకటరమణ, శ్రీకాంత్ ,నాగార్జునుడు, నౌషాద్‌అలీ పాఠశాల సహాయకులు తిప్పే స్వామి, మల్లికార్జున, అమరాచంద్రబాబు, ముద్దుకృష్ణప్ప ,అశోక్, మహబూబ్బాషా, వరప్రసాద్, హైదర్‌వలీబాబు, అశోక్ నరసింహమూర్తి, సునీత తదితరులను సెకండరీగ్రేడ్ ఉపాధ్యాయులు సుధాకర్,చెన్నకేశవ, మారుతికుమార్, గౌస్లాజం తదితరులను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్టియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆదినారాయణ ,జిల్లా కార్యదర్శిలు సంపత్ కుమార్ ,వెంగమా నాయుడు, రవిచంద్ర ,జిల్లా కౌన్సిలర్స్ విజయ్ కుమార్, కిష్టప్ప ,రవి నాయక్ ,జయప్రకాష్ ,వెంకట్ నారాయణ, జనార్ధన, గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఆన్లైన్ కార్యకలాపాల పట్ల అందరు అవగాహన కలిగి ఉండాలి

పుట్టపర్తి రూరల్ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త :

బాలలపై ఆన్లైన్లో జరిగే లైంగిక దోపిడీ పట్ల ఉపాధ్యాయులు అవగాహన కలిగి ఉండాలని ఏ ఒక్కరు శారీరక, మానసిక, లైంఫిక దోపిడీకి గురి కాకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని మండల విద్యాధికారి బొల్లె ప్రసాద్ తెలిపారు. శనివారం వెంగలమ్మచెరువు ఉన్నత పాఠశాల లో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో మండల విద్యాధికారి బొల్లెప్రసాద్ ముఖ్య అతిధిగా పాల్గొని తెలియచేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాకబ్ అధ్యక్షతన , చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరూ సమయం సందర్భం లేకుండా మొబైల్ వినియోగిస్తూ అందులో చూడకూడని అంశాలన్నీ చూస్తూ విలువైన సమయాన్ని వృధా చేస్తున్నారని తెలిపారు. ఉపాధ్యాయులు పిల్లలకు పాఠ్యంశాలతో పాటు ఆన్లైనులో జరిగే వాటి గురించి పిల్లలకు అవగాహన కలిగించే అవసరం ఉందని తెలిపారు.ఆన్లైనులో పిల్లలకు ఏదైనా సమస్య ఏర్పడినప్పుడు వారికి బాసటగా నిలవలని తెలిపారు.ఈ సందర్భంగా పిల్లలకు ఆన్లైన్ నందు జరిగే వాటిని ఎలా ఎదుర్కోవాల ని తెలిపే 9 రకాలైన మాడ్యూల్స్ చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారు మండల విద్యాధికారి చేతుల మీదుగా పాఠశాల ఉపాధ్యాయులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ జిల్లా కోఆర్డినేటర్ కొండప్ప, పాఠశాల బోధన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎంఈఓ ప్రసాద్

## రైతులకు యూరియా సరఫరాలో ప్రభుత్వం విఫలం

8న నిరసనకు సీపీఐ పిలుపు

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య

జిల్లాలో రైతులకు యూరియాను సకాలంలో అందించడంలో ప్రభుత్వం విఫలమైందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్ తీవ్ర విమర్శలు చేశారు. శనివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో రైతుల సమస్యలపట్ల కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. యూరియాతోపాటు ప్రత్యామ్నాయ పంటలకు నాణ్యమైన విత్తనాలను ఉచితంగా అందించాలని, వ్యవసాయ విద్యుత్ మీటర్ల బిగింపును వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం సహా ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయడం, ప్రతి రైతుకు ఎన్నికల హామీగా ఇచ్చిన రూ.20 వేల సాగు సాయం చెల్లించడం, రుణమాఫీ చట్టం అమలు, కౌలు రైతుల రక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ నెల 8న అన్ని మండల కార్యాలయాల వద్ద నిరసనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్, టౌన్ సహాయ కార్యదర్శి మనోహర్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు రమణ పాల్గొన్నారు.

## అన్నదాత పోరును విజయవంతం చేయండి

వజ్రకరూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

ఎరువుల బ్లాక్ మార్కెట్ పై రైతన్నకు బాసటగా నిలవడానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపుమేరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 9న చేపట్టనున్న అన్నదాత పోరును విజయవంతం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో నాయకులు మాట్లాడుతూ అవసరమైన రైతులందరికీ వెంటనే ఎరువులు ఇవ్వాలని, పంటలకు గిట్టుబాటు ధరను కల్పించాలని, ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించి రైతులందరికీ వర్తింపజేయాలని, వర్షాల కారణంగా దెబ్బతిన్న వేరుశెనగ పంట రైతులకు వెంటనే ఇప్పుడు సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తూ రెవెన్యూ డివిజనల్ అధికారికి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో వైసిపి మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ రామకృష్ణ, నాయకులు డిష్ సురేష్, భరత్ రెడ్డి, రవిరెడ్డి, ముష్టూర్‌రెడ్డి, వీరభద్ర గౌడ్, రఘుపతి, ఆది పాల్గొన్నారు.

## రూ. 110116 లు పలికిన వినాయక లడ్డూ

సొంతం చేసుకున్న తెలుగుదేశం యువ నాయకుడు బివి అరుణ్ కుమార్ రెడ్డి.

రొద్దం. సెప్టెంబర్ 6 ప్రభాతవార్త.



బివి అరుణ్ కుమార్ రెడ్డిని సన్మానిస్తున్న వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు

మండల కేంద్రమైన రొద్దం మెయిన్ బజార్ నందు 21 అడుగుల మట్టి వినాయకుడు గత 11 రోజులుగా విశిష్ట పూజలు అందుకొని నిమజ్జన కార్యక్రమానికి సిద్ధమవుగా అందులో భాగంగా వినాయకుని లడ్డు వేలంపాటలో శేషాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు బీవీ అరుణ్ కుమార్ రెడ్డి 110116 రూపాయలకు సొంతం చేసుకున్నాడు లడ్డు వేలంపాట 11 116 రూపాయలతో కమిటీ సభ్యులు మొదలుపెట్టగా జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ దొంతి లక్ష్మీనారాయణ గుప్తా తోగట రవిశంకర్ బీవి అరుణ్ కుమార్‌రెడ్డిల మధ్య వేలంపాట పోటాపోటీగాజరగడంతో చివరికి బీవీ అరుణ్‌కుమార్‌రెడ్డి వినాయకుని లడ్డూను సొంతం చేసుకున్నాడు ఈ సందర్భంగా వరసిద్ధి వినాయక కమిటీ సభ్యులు గత 35 సంవత్సరాలుగా లడ్డూ వేలం లక్ష రూపాయలు దాటిన దాఖలాలు లేవు ఈ రోజున రికార్డు స్థాయిలో ఇంత ధర పలకడం ఇదే మొదటిసారి అని అరుణ్ కుమార్ రెడ్డిని శాలువా కప్పి పూలమాలవేసి నేతితోచేసిన 25 కేజీల లడ్డు ప్రసాదాన్ని అందజేసి ఘనంగా సన్మానించడం జరిగింది అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాల మేరకు ఈ రోజున లడ్డూ వేలం కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని ప్రతిఒక్కరికి ఆవినాయకుడు మంచి చేయాలని ప్రతి సంవత్సరం ఇలాగే వేలంపాట జరిగే సంతోషంతో నిమజ్జన కార్యక్రమం ముందుకు సాగాలని ఆకాంక్షించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు కమిటీ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పాఠశాలకు డిజిటల్ పోడియం వితరణ



పోడియంను హెచ్ఎం స్వర్ణలతకు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

వజ్రకరూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు 2000 2001 పదవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థులు డిజిటల్ పోడియం ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలతకు అందజేశారు. పాఠశాలలో నిర్వహించే సెమినార్లు సమావేశాలు సాంస్కృతి కార్యక్రమాలను మొత్తం విద్యార్థుల కొరకు డిజిటల్ పోడియం ను అందజేసినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. రోజురోజుకు మారుతున్న సాంకేతికను విద్యార్థులు ఉపయోగించుకొని నైపుణ్యాలు పెంచుకోవాలని వారి విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలను సాధించి తమ లక్ష్యసాధనకు మూల స్తంభంగా నిలిచిన పాఠశాలకు ఏదైనా సేవ చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు బాగా చదువుకొని జీవితంలో రాణించాలన్నారు. పూర్వ విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణలత కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాస్‌కి ఘన సన్మానం

తాడిమర్రి సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)



సంధిరెడ్డికి సన్మానం చేస్తున్న తాడిమర్రి బిజెపి నాయకులు

బిజెపి రాష్ట్ర కార్యదర్శిగా నియమితులై తొలిసారిగా ధర్మవరం నియోజకవర్గం లో పర్యటించిన సందిరెడ్డి శ్రీనివాసులను తాడిమర్రి మండల బిజెపి నాయకులు ఆర్వేటి గంగాధర్, అనుగుత్తి రమణ, తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనంతపురం జిల్లా బిజెపి అధ్యక్షులుగా పని చేసిన సంధిరెడ్డి శ్రీనివాసులు బిజెపి బలోపేతంకోసం విశేష కృషి చేశారని ఆయన పార్టీకి చేసిన సేవలను అధిష్టానం గుర్తించి రాష్ట్ర కమిటీలో చోటుకల్పించడం హర్షించదగ్గ విషయమనిఅన్నారు. అలాగే భవిష్యత్తులో పార్టీలోక్రియాశీలకంగావ్యవహరించిజాతీయస్థాయికిఎదగాలని ఆకాంక్షించారు.

## 6 ఏళ్లుగా నాణ్యతలేని కరెంట్ అధికారుల నిర్లక్ష్యంపై గ్రామస్తుల ఆగ్రహం

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము) సెప్టెంబర్ 6 ప్రభాతవార్త:



విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

మున్సిపల్ పరిధిలోని కోవెలగుట్టపల్లిలో విద్యుత్ సరఫరా నాణ్యత లేకపోవడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శనివారం విద్యుత్ కార్యాలయంలో అసిస్టెంట్ ఇంజనీర్ సాయినాథ్ గౌడ్‌ను కలిసి సమస్య పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేశారు. గ్రామస్తులు మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా విద్యుత్‌లో నాణ్యతలేని కారణంగా ఇళ్ల లో నరకయాతన అనుభవిస్తున్నామని పేర్కొన్నారు. సమస్యను గతంలో కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. లోవోల్టేజ్ కారణంగా టీవీలు, ఫ్రిజ్‌లు, వాషింగ్ మిషన్లు, బల్బులు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు నష్టపోయామని ఆగ్రహం వ్యక్తం చేశారు. వర్షాకాలంలో ఫ్యాన్లు పనిచేయక దోమల బెడద పెరిగిందని, పిల్లలు అనారోగ్య బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పిజిఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినప్పుడు సమస్య పరిష్కారం అయిందన్న మెసేజ్ వచ్చింది. కానీ వాస్తవానికి సమస్య యథాతథంగా కొనసాగుతోంది అని గ్రామస్తులు మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, శంకర్, హర్ష, భరత్, సాయి కృష్ణ, వినోద్ కుమార్, మనోహర్, సాయి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా రైతులకు యూరియా పంపిణీ

గుడిబండ సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



యూరియా పంపిణీ చేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని చిగతుర్పి, కెఎన్ పల్లి రైతు సేవా కేంద్రంలో తహశీల్దారు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ రైతులకు యూరియా పంపిణీ చేశారు. మండలంలో యూరియా కొరత నేపథ్యంలో తహశీల్దారు శ్రీధర్, మండల వ్యవసాయ అధికారి వీరనరేష్ ప్రత్యేక చొరవ తీసుకుని అవసరమైన రైతులకు యూరియాను బయోమెట్రిక్ విధానం ద్వారా పకడ్బందీగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాలలో అవసరమైన రైతులకు యూరియాను అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకొంటోందని కావున రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ త్యాగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేష్, రైతులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్, సూపర్ హిట్, కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం

బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

తాడిమర్రి సెప్టెంబర్ 6 (ప్రభాతవార్త)



బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్

ఈనెల 10వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సూపర్ సిక్స్, సూపర్ హిట్, కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు మండల బిజెపి నాయకులు, కార్యకర్తలు సన్నద్ధమవ్వాలని మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి జిల్లా అధ్యక్షులు జి మోహన్ శేఖర్ ఆదేశాల మేరకు మండలం నుండి పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు కార్యక్రమానికి తరలి వెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు వివిఎన్ మాధవ్, తోపాటు కూటమి పార్టీలకు చెందిన అగ్ర నాయకులు హాజరుకానున్నారని అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను అమలు చేసి ప్రజల పక్షాన నిలిచిందని అన్నారు.

## అప్పులబాధ తాళలేక రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

గుత్తి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న దృశ్యం

తాను చేసిన అప్పులు ఎలా తీర్చాలో తెలియక తాడిపత్రికిచెందిన అలీషేర్ తమీమ్ ఎజాజ్ (43) అనే వ్యక్తి గుత్తి జిఆర్‌పి పరిధిలోని జక్కలచెరువు రైల్వే స్టేషన్ సమీపంలో రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాలు ఇలా వున్నాయి. తాడిపత్రిలోని పడమటిగేరిలో నివాసముంటున్న ఇతను బెట్టింగుల్లో దాదాపు 20 లక్షల రూపాయల మేర నష్టపోయాడని సమాచారం. ఆ అప్పులు తీర్చలేక, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలు కింద పడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటనపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మాజీ ఎంపిటిసి జిలాన్ ఫ్యామిలీ ఔదార్యం

- వానవోలు హైస్కూల్ విద్యార్థులకు...క్రీడా సామాగ్రి పంపిణీ
- పదిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాకరంగా నగదు బహుమతులు

గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త



క్రీడా సామాగ్రిని అందచేస్తున్న దాతలు

గోరంట్ల మండలం వానవోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అదే గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపిటిసి జిలాన్ కుమారుడు మహమ్మద్‌షఫీ సొంత గ్రామం పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రిని అందజేసి తన మానవత్వాన్ని సొంత ఊరిపై ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా శనివారం పాఠశాలలో హెచ్ఎంతో పాటు గ్రామస్తుల సమక్షంలో దాదాపు 10 వేలు విలువచేసే క్రీడా సామాగ్రిని అందచేశారు. గతంలో సైతం ఇదే పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు 10 వేలు విరాళం ఇవ్వడం జరిగింది. ఫస్ట్ క్లాస్ విద్యార్థులకు మంచి ప్రతిభ కనబరిచిన వారికి 5 వేలు, సెకండ్ క్లాస్ 3 వేలు, థర్డ్ క్లాస్ 2 వేలు ప్రోత్సాకరంగా విద్యార్థులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులురెడ్డి, ఉపాధ్యాయులు, కమిటీ చైర్మన్ అంగజాల రామాంజనేయులు, గ్రామస్తులు ఈశ్వరమ్మ, లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# పగలు కుట్టే టైగర్ దోమవల్లే డెంగ్యూ జ్వరం

**-రాకెట్లలో అవగాహన కార్యక్రమంలో వైద్య ఆరోగ్య అధికారులు**

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



డెంగ్యూ జ్వరాలపై అవగాహన కల్పిస్తున్న రాకెట్ల పీహెచ్‌సీ అధికారులు

పగలు కుట్టే టైగర్ దోమవల్లే డెంగ్యూ జ్వరం వస్తుందని రాకెట్ల పీహెచ్‌సీ సీహెచ్‌వో వి.నాగరంగయ్య, డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఎస్. మహమ్మద్ షఫీ అన్నారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలో శనివారం పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పావని పర్యవేక్షణలో గ్రామ సర్పంచ్ శివమ్మ ఆధ్వర్యంలో డెంగ్యూ జ్వరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటువల్ల డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి ప్రమాదకరమైన జ్వరాలు ప్రబలుతాయని దోమలు పుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇళ్లలోపల అనవసరంగా నీటి నిల్వలు ఉంచరాదని ప్రతి శుక్రవారం డ్రైడే పాటించి ఇంట్లోని నీటిని నిల్వచేసే పాత్రలన్నింటినీ ఖాళీచేసి ఎండలో ఆరబెట్టాలని సూచించారు. జ్వరం, కీళ్ల నొప్పులు, కండరాల నొప్పులు, ఒంటిమీద ఎర్రటి దద్దుర్లు లాంటివి డెంగ్యూ జ్వరం లక్షణాలన్నారు. ఈ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. గ్రామంలో వైద్య శిబిరం నిర్వహించి మలాథియాన్ మందును ఇళ్లల్లో పిచికారి చేయించి జ్వరాలు, నివారణ చర్యలను వివరిస్తూ ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, ఏఎన్ఎం ఆశాజ్యోతి, సీహెచ్‌వో భారతి, హెల్త్ అసిస్టెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్‌కు సన్మానం

**-శుభాకాంక్షలు తెలిపిన జనసేన మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున**

**ఉరవకొండ, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవాని రవికుమార్‌ను సన్మానిస్తున్న జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున

స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులైన జనసేన పార్టీ కార్యక్రమాల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.భవాని రవికుమార్‌ను జనసేన పార్టీ ఉరవకొండ మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున సన్మానించారు. శనివారం జిల్లా కేంద్రం అనంతపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పి.భవాని రవికుమార్‌ను కలిసిన మల్లికార్జున ఆయనకు షాలువాకప్పి పూలమాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ పి.భవాని రవికుమార్ చిరంజీవి యువత రాష్ట్ర అధ్యక్షులుగా, జనసేన పార్టీ కార్యక్రమాల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలను సమర్థవతంగా నిర్వహిస్తూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్‌గా నియమితులయ్యారని ఆయన మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

# లక్ష్మంపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**శెట్టూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



ఉపాధ్యాయులకు సన్మానం చేసిన దృశ్యం

ఉపాధ్యాయుల సేవలను స్మరించుకునే విశిష్ట దినమైన ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా లక్ష్మంపల్లి గ్రామంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది. జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొత్తం 20 మంది ఉపాధ్యాయులు తమ సేవలకు గుర్తింపుగా ఘనంగా సన్మానం చేయబడ్డారు. వారి సేవలను గ్రామస్థులు ప్రశంసిస్తూ, వారికి పుష్పగుచ్ఛాలు, శాలువాలు, స్మృతిచిహ్నాలు అందజేశారు. విద్యార్థులు ఉపాధ్యాయులపై కవితలు, పాటలు, నాటికల రూపంలో తమ కృతజ్ఞతలు తెలుపగా, వేదికనిండా ఉత్సాహంనెలకొంది. ముఖ్య అతిథులుఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ మర్రి స్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈ.గోవిందప్ప బీజేపీ నాయకులు బంగారు మల్లారెడ్డి ,టిడిపి యువ నాయకులు సోమనాథ్ ఎస్ఎంసి చైర్మన్‌బాబు, రామకృష్ణ,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఒక మంచి గురువు లేకుండా ఒక మంచి వ్యక్తిని నిర్మించడం అసాధ్యం గురువుల పాత్ర శాశ్వతం వారిని గౌరవించడమే మన ధర్మం అని అన్నారు.కార్యక్రమాన్ని గ్రామ యువత, తల్లిదండ్రుల సంఘం, మరియు పాఠశాల విద్యార్థులు సమిష్టిగా విజయవంతం చేశారు.

# సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**వజ్రకరూరు సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి విని కళ్యాణ మండపంలో శనివారం తెలుగుదేశం పార్టీమండల కన్వీనర్ నూతేటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంపై విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలను పూర్తిస్థాయిలో నెరవేర్చిన సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనంతపురం జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నారని అన్నారు. రాష్ట్రం అప్పుల సుడిగుండంలో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాట తప్పకుండా, కోతలు లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందించింది అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఇంటిలో ఎంతమంది చదువుకున్న విద్యార్థు లు ఉంటే వారందరికీ నగదును అందించమన్నారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేకమంది మహిళలు నేడు ప్రయాణాలు సాగిస్తు వృత్తి వ్యాపార రంగాలలో రాణిస్తూ వేలాది రూపాయలను ఆదా చేసుకోగలుగుతున్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద అనేక మంది రైతులకు కుటుంబ ప్రభుత్వం లబ్ధి చేకూర్చిందన్నారు. ఇవేకాక ప్రభుత్వం అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తోందన్నారు వీటన్నింటిని నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేంద్ర, నాగభూషణంచౌదరి, సుధాకర్,దస్తగిరి,తులసీదాస్ నాయక్, నాగేశ్వరరావు, మోహన్ రావు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు

# పలువురు టీడీపీ నేతలను కలిసిన దండు శ్రీనివాసులు



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని సన్మానిస్తున్న దృశ్యం

**శింగనమల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

శింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్‌గా తన నియామకానికి సహకారం అందించిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీని అనంతపురం



ఎంపి అంబికా లక్ష్మీనారాయణకు పూల బొకేను అందిస్తున్న దండు శ్రీనివాసులు

పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణను, ఏడిసిసి బ్యాంకు చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డిని, రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసనాయుడును, జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్‌ను, ఆప్కాబ్ చైర్మన్ జి.వీరాంజినేయులను, పసుపుల శివరామిరెడ్డిని, జిసి బాబుని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకేను అందించి దండు శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీలో కష్టపడిన కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని, అందులో నాకు అవకాశం కల్పించడం సంతోషకరమని, నా మీద బాధ్యత ఉంచి నా పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

# బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్ ప్రారంభం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభిస్తున్న టిడిపి నేతలు

రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించనున్న నేపథ్యంలో బాల్ బ్యాట్మెంటన్ టోర్నమెంట్ కోచింగ్ క్యాంపును మండల టిడిపి నేతలు ప్రారంభించారు. శనివారం మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మీనారాయణతో కలిసి టిడిపి మండల కన్వీనర్ నారాయణరెడ్డి, మార్కెట్‌యార్డ్ వైస్‌చైర్మన్ ముల్లగూరుఅయ్యప్ప తదితరులు బాల్ బ్యాడ్మింటన్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్ బ్యాడ్మింటన్ లో యువతి యువకులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో మండలంలోని రామాపురం ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో 10వ రాష్ట్రస్థాయి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ను సెప్టెంబర్ నెలలో మూడు రోజులపాటు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ క్రీడా పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి బాల బాలికల జట్లు హాజరవుతాయన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు అవసరమైన ఏర్పాట్లను ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు సుబ్బరాయుడు, చెన్నకేశవులు,తరిగోపుల చౌదరి,ఉమాపతి,మోహన, కిష్టయ్య, రామాంజనేయులు, గంగానాయుడు,రాము, లక్ష్మీనారాయణ,లతో పాటు టోర్నమెంట్ ఆర్గనైజిగ్ సెక్రటరీ టీ.లక్ష్మీనారాయణ, బాల్ బాడ్మింటన్ జిల్లా సెక్రటరీ స్.వెంకటేష్,స్టేట్ వైస్ ప్రెసిడెంట్ స్.గౌస్ ముద్దీన్,భాష,కంభగిరి, తదితరులు పాల్గొన్నారు.

# కనకనపల్లిలో అద్దూరి గణేష్ ఉత్సవం

**అమరాపురం సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



కనకనపల్లి వినాయక స్వామి దృశ్యం

మండల పరిధిలోని కనకనపల్లి గ్రామం నందు శనివారం మూడవ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా అద్దూరి గణేష్ ఉత్సవ వేడుకలను జెజిజిబి కెంపెగౌడ యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉదయం స్వామివారిని మంటపంలో ప్రతిష్టాపన చేసి అనంతరం సాయంత్రం స్వామివారి నిమర్జన కార్యక్రమాన్ని వెండి రథంపై ప్రతిష్టాపన చేసి వివిధ నృత్య ప్రదర్శనలతో వైభవంగా శోభా యాత్రను కనకనపల్లి యువక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో గ్రామ ప్రజలు పాల్గొని వినాయకునికి విశేష పూజలు నిర్వహించారు.

# యూరియా కోసం రైతన్నల అవస్థలు.

**స్టాక్ అయిపోవడంతో నిరాశతో వెనుతిరిగిన రైతన్నలు**

**కనగానపల్లి సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

శనివారం మండల కేంద్రంలో రైతు భరోసా కేంద్రంలో యూరియా కోసం నాలుగు గ్రామాలకు కలిపి 140 యూరియా బస్తాలు రైతు భరోసా కేంద్రానికి వచ్చాయి. ఈ రైతు భరోసా కేంద్రం కింద నాలుగు గ్రామాల రైతులు యూరియా కోసం ఎగబడడంతో కేవలం 140 బస్తాల బ్యాగులు మాత్రమే రావడంతో కొందరి రైతులకు మాత్రమే వ్యవసాయ అధికారులు పంపిణీ చేశారు. చాలామంది రైతులు నిరాశతో వెనుతిరిగారు ప్రభుత్వం స్పందించి రైతులకు అవసరాలకనుగుణంగా ఎక్కువ మోతాదులో ఎరువులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు. కాగా మండలంలో 10 రైతు భరోసా కేంద్రాలు ఉన్నప్పటికీ కనగానపల్లి, తగరకుంట రైతు భరోసా కేంద్రాలకు ఒక్కో కేంద్రానికి 140 బ్యాగుల యూరియా మూడు టన్నుల డిఎపి మూడు టన్నుల 20. 20. 0. 13 కాంప్లెక్స్ స్టాక్ మంజూరయ్యాయని మండల వ్యవసాయ అధికారి బి. మాధురి తెలిపారు. యూరియా బస్తా ధర 266.50 పైసలు అలాగే డీఏపీ ఒక బస్తా ధర 1350 రూపాయలు 20.20.0.13 కాంప్లెక్స్ బస్తా ధర 1350 ల ప్రకారం ప్రభుత్వం ధర నిర్ణయించిందని ఆమె తెలిపారు. వచ్చేవారం అన్ని ఆర్‌ఎస్కేల ద్వారా ప్రతి రైతుకు ఎరువులు అందజేస్తామని ఆమె తెలిపారు.



యూరియా కోసం రైతులు అధిక సంఖ్యలో టూ వీలర్ వచ్చిన దృశ్యం

# తూముకుంట ఎస్బిఐ బ్రాంచ్ దోపిడీ కేసులోఅంతర్ రాష్ట్ర ముఠా సభ్యుడు అరెస్ట్ ...

**- రూ, 2, కోట్లు విలువ చేసే రెండు కేజీల బంగారు ఆభరణాలు... కారు, బైకు స్వాధీనం...- జిల్లా ఎస్పీ వి. రత్న**

**శ్రీ సత్యసాయి జిల్లా, సెప్టెంబర్ 06, ప్రభాతవార్త ప్రతినిధి**




వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ వి.రత్న

శ్రీ సత్యసాయి జిల్లా హిందూపురం రూరల్ పరిధిలోని తూముకుంట చెక్‌పోస్ట్ సమీపంలో ఉన్న ఎస్బిఐ ( బ్రాంచ్) బ్యాంకులో జులై 26న, జరిగిన చోరీ కేసులో అంతర్రాష్ట్ర ముఠా సభ్యుడిని అరెస్టు చేయడంతో పాటు, రూ,2, కోట్ల విలువచేసే రెండు కేజీల బంగారు ఆభరణాలు, కారు మోటార్ సైకిల్ ను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ వి.రత్న తెలియజేశారు. శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్‌హాల్లో కేసు వివరాలను హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్ తో కలిసి జిల్లా ఎస్పీ విలేకరుల సమావేశంలో తెలిపిన మేరకు వివరాలు ఎలా ఉన్నాయి, పాత నేరస్తులతో ముఠాగా ఏర్పడి పలు రాష్ట్రాలలో పలు చోరీలకు పాల్పడిన హర్యానా రాష్ట్రానికి చెందిన అనిల్ కుమార్ పన్వార్ అంతరాష్ట్ర ముఠా సభ్యుడిని ఉమ్మడి అనంతపురము, చిత్తూరు, తిరుపతి సిబ్బంది ప్రత్యేక పోలీస్ టీం బృందాలతో అరెస్టు చేయడం జరిగిందన్నారు.ముద్దాయిని పోలీస్ కస్టడీ తీసుకొని, రూ. 2,00,00,000, (రెండు కోట్ల) విలువచేసే.. రెండు కేజిల బంగారు ఆభరణాలు తోపాటు, చోరీకి ఉపయోగించిన 2010 మోడల్ కుచెందిన తెల్లని హోండాసిటీ రిజిస్ట్రేషన్ నెంబరు: కే ఏ05. ఎం జె.0597 నెంబరు కలిగిన కారును, ఒక సుజుకి జిక్సర్ నెంబర్: టిఎన్38. సిహెచ్.6386 గల మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు అనంతపురము రేంజ్ డి ఐ .జి సిమోషీ ఆదేశాల మేరకు.. శ్రీ సత్యసాయి జిల్లా ఎస్ పి వి.రత్న పరవేక్షణ లో డి.ఎస్.పి కె.వి. మహేష్ ఆధ్వర్యంలో హిందూపురం రూరల్ అర్బ్గేడ్ సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీ చంద్ర అంజినేయులు మరియు ఉమ్మడి అనంతపురము జిల్లాలతో పాటు చిత్తూరు తిరుపతి కి చెందిన 8 ప్రత్యేక పోలీస్ టీముల గా ఏర్పాటుచేసి ఐదు రాష్ట్రాల్లో గాలింపు చర్యలు చేపట్టి టెక్నాలజీని ఉపయోగించి ఈ అంతరాష్ట్ర ముఠా సభ్యుడిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. ముఠా సభ్యుడి సొంత గ్రామం మారుతీ కుంజ్, బొండ్సి తాలూక, గుర్గాన్ జిల్లా, హర్యానా రాష్ట్రం ప్రస్తుతం సాన్వర్ గ్రామము పోస్ట్, బౌండ్ కాలన్ తాలూకా, చర్ఖిదాద్రి జిల్లా, హర్యానా రాష్ట్రం కు చెందిన ఈ ముఠా సభ్యుడిపై పలు రాష్ట్రాల్లో 14 కేసులకు పైగా నమోదయినట్లు తెలిపారు. అరెస్టు అయిన దొంగ చెడు వ్యసనాలకు బానిస అయ్యి సులభంగా డబ్బు సంపాదించాలి అనే ఉద్దేశముతో భారత దేశం లోనే అనేక చోట్ల బ్యాంక్ దోపిడి చేస్తూ జైలుకు పోయి, అక్కడి నుండి విడుదల అయ్యి మళ్ళీ చెస్తూ ఉండేవాడు, 2018 సం. లో జే ఎన్ టి యు కళాశాల నందు ఎస్బిఐ దోపిడి కేసుల కూడా ముద్దాయి, చివరిగా తమిళనాడు రాష్ట్రం లోని కోయంబత్తూర్ సబ్ జైల్ నందు 5 సం. లు శిక్ష అనుభవించి జూన్ నెలలు బయటకు వచ్చి మరొక ముద్దాయి తో కలిసి తూముకుంట ఇండస్ట్రియల్ ఎస్బిఐ బ్యాంక్ కు లో దొంగ తనం చేసినట్లు తెలిపారు. రాజస్థాన్ చెందిన మరొక ముఠా సభ్యుడు పరారీలో ఉన్నారని త్వరలోనే అరెస్టు చేస్తామని ఎస్పీ గారు తెలియజేశారు.అధికారులను సిబ్బందికు ఎస్పీ అభినందఅంతర్ రాష్ట్ర ముఠా సభ్యుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన డి.ఎస్.పి కె.వి.మహేష్ , సిఐలు , ఆంజనేయులు, అబ్దుల్ కరీం, శేఖర్ ,జైపాల్ రెడ్డి, రాజ్ కుమార్, జనార్ధన్ ,ఉమ్మడి అనంతపురము జిల్లా, మరియు చిత్తూరు తిరుపతి ప్రత్యేక పోలీస్ టీం బృందాలను అభినందించి ప్రశంసా పత్రాలను రివార్డులు జిల్లా ఎస్పీ అందజేశారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ తో పాటు హిందూపురం డిఎస్పీ కేవీ మహేష్, సిఐ ఆంజనేయులు, అబ్దుల్ కరీం జనార్ధన్ శేఖర్ జైపాల్ రెడ్డి రాజకుమార్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# సర్వేపల్లి జీవితం...భావితరాలకు ఆదర్శం

**-ఆదర్శ విద్యా సంస్థల్లో...టీచర్స్‌డే వేడుకలు**

**గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**



సమావేశంలో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని స్థానిక శ్రీకృష్ణదేవ రాయ జూనియర్ కళాశాల, ఎస్‌పివి ఎం డిగ్రీ కళాశా లల ప్రిన్సిపాల్స్ విజయలక్ష్మి, భక్తవత్సలం అధ్యక్షతన ఎన్ఎస్ఎస్‌పిఒలు ఆజాద్, బాలమోహన్‌ల పర్యవేక్షణలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా వక్తలు ప్రసంగిస్తూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను తెలియజేస్తూ ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చి విద్యారంగంలో ఉన్నత పదవులైన ఆంధ్రా యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్‌గా బెనారస్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా పదవులు అలంకరించి, భారతదేశానికి మొదటి ఉపరాష్ట్రపతిగా రెండు పర్యాయాలు, తరువాత రాష్ట్రపతిగా దేశానికి సేవ చేశారని కొనియాడారు. ఆయన సేవలను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం భావి తరాలకు దశ దిశను నిర్దేశించడం జరుగుతుందని విద్యార్థులకు తెలియచేశారు. అకుంఠిత దీక్ష, పట్టుదల, క్రమశిక్షణ విద్యార్థుల విజయానికి సోపానాలని వారు పేర్కొన్నారు. ఈ లక్షణాలను అలవర్చుకోవడం వల్ల విద్యార్థులు తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులభతరం అవుతుందని వక్తలు విద్యార్థులకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు కవిత, అర్షియ, సుహాసిని, భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాచర్ల ఫ్యామిలీ రూ.10 వేల విరాళం



విరాళం అందచేస్తున్న దాతలు

**గోరంట్ల, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త**

గోరంట్ల పట్టణంలోని చౌడేశ్వరికాలనీలో నివాసముంటున్న కాచర్ల చంద్రశేఖర్ కుమారుడు కాచర్ల హరీష్ కుటుంబం వానవోలు గ్రామంలో వెలసిన అతి పురాతనమైన శ్రీకస్తూరి రంగనాథస్వామి దేవాలయానికి ఆర్థిక సాయం అందచేశారు. ఈ సందర్భంగా శనివారం వానవోలు గ్రామం సమీపంలోని శ్రీకస్తూరి రంగనాథస్వామి ఆలయ పునర్నిర్మాణం కొరకు 10,116 రూపాయల విరాళం అందచేసి తమ భక్తి భావాన్ని సేవాభావాన్ని చాటుకున్నారు. వీరి కుటుంబానికి శ్రీకస్తూరి రంగనాథస్వామి కృపాకటాక్షాలు ఎల్లవేళలా వుండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీధర్‌స్వామి, ఆలయ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన అనంత పద్మనాభ స్వామి వ్రతము



కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో భక్తులను ఉద్దేశించి మాట్లాడుతున్న వక్తలు

**అనంతపురం, సెప్టెంబర్ 6 ప్రభాతవార్త బ్యూరో**



కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయంలో వ్రతానికి హాజరైన భక్తులు



ప్రముఖ నృత్య కళాకారుని సంధ్యా మూర్తిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అనంతపురం నగరంలో రెండవ రోడ్డుచివర హెచ్ఎల్‌సికెనాల్ దగ్గర లోఉన్న శ్రీకొల్హాపూర్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో శనివారం ఉదయము అనంత పద్మనాభ స్వామి వ్రతం వైభవంగా, సాంప్రదాయబద్ధంగా నిర్వహించారు. తొలుత ఆలయ ప్రధాన అర్చకులు పుబ్బరాజు విజయ కుమార్ వేద మంత్రోచ్చారణల మధ్య మహా గణపతి పూజ, అనంత పద్మనాభ స్వామి వ్రతము నిర్వహించారు. అనంతరం జరిగిన ఆధ్యాత్మిక సమావేశమునకు ఇస్కాన్ ప్రతినిధి గౌరీ హరిదాస్, ప్రముఖ నాట్యాచార్యులు, శ్రీ నృత్య కళా నిలయం వ్యవస్థాపక అధ్యక్షురాలు గుంటూరుసంధ్యామూర్తి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. దేవనూరు సుందరం విజయ కుమార్, పిడప కొండారెడ్డి, ఐ. నాగప్రసాద్ రామకృష్ణ ఆనంద్ కుమార్, యాదవల్లి సుబ్రహ్మణ్యం, పిడప లతారెడ్డి, యోగాగురువు కృష్ణవేణి, ఈ.సువర్ణ,వి.నాగభూషణం, వి.నాగరత్నమ్మ, శివమ్మ, కె.వి.ఎస్. చలపతి రెడ్డి తదితరులతోపాటు దాదాపు 200 మందికిపైగా పాల్గొని, అనంత పద్మనాభుడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గుంటూరు సంధ్యామూర్తి ఆలపించిన భక్తి గీతములు అందరినీ భక్తి పారవస్తులను చేశాయి. తరువాత గౌరీ హరిదాస్ మాట్లాడుతూ.. భగవద్గీత విశిష్టతను సవివరంగా తెలియజేశారు. వయస్సుతో నిమిత్తము లేకుండా భగవద్గీతను పట్టణము చేయడం ద్వారా మానసిక ప్రశాంతతను పొందాలని, సుఖశాంతులతో ప్రతి ఒక్కరూ జీవించాలని విజ్ఞప్తి చేశారు. బడిలో భగవద్గీత అను కార్యక్రమము ద్వారా విద్యాసంస్థలలో విద్యార్థిని విద్యార్థులతో భగవద్గీత పటణము చేయించడం ద్వారా వారందరినీ ఆధ్యాత్మిక చింతనను పెంపొందించుకునే విధంగా దోహదపడవలసినదిగా ఆయన గురువులకు విజ్ఞప్తి చేశారు. మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాద వినియోగము, నారాయణ సేవ కార్యక్రమాలను నిర్వహించారు.

# ఆర్డిటికీ ఎఫ్‌సిఆర్‌ఏ అనుమతుల విషయంలో అనుకూల సంకేతాలు?

**- ఎప్పుడు అన్నదే కానరానీ స్పష్టత - కేంద్రం వైపు ఎదురుచూపులు - సీఎం చంద్రబాబు ఒత్తిడి తెచ్చేనా?**






**అనంతపురం, సెప్టెంబర్ 6, ప్రభాతవార్త బ్యూరో**

అందరి కళ్ళు ఈనెల 10వ తేదీన అనంతపురంలో జరిగే సీఎం సభపై ఆశలు ఉన్నాయి.రాష్ట్రస్థాయిలో కనీవిని ఎరగని రీతిలో భారీ జన సేమీకరణ చేసి సూపర్ సిక్స్ విజయోత్సవ సభను కుటమి ప్రభుత్వం అనంతపురంలో నిర్వహిస్తోంది. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఇతర ముఖ్యులు హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుంచి మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర ప్రజాప్రతినిధులు ఇక్కడికి దశలవారీగా చేరుకొని ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఈ సభలో ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతోపాటు రాబోయే కాలంలో చేసే కార్యక్రమాలను సీఎం చంద్రబాబు ప్రకటించనున్నారు.. ఈ నేపథ్యంలో ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్డిటి ఎదుర్కొంటున్న ఎఫ్ సి ఆర్ ఏ అనుమతుల మంజూరు విషయంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తీపి వార్త చెప్తారని జిల్లా ప్రజలు ఆశిస్తున్నారు. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్ డి టి) కి గత ఏప్రిల్ 21 తేదీన ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులను కేంద్ర హోంశాఖ నిలుపుదల చేసింది. జిల్లా ప్రజా ప్రతినిధులు, కూటమి ప్రభుత్వ పెద్దల విజ్ఞప్తుల మేరకు గత మే 16 తేదీన మళ్లీ కొత్తగా ఎఫ్ సి ఆర్ ఎ లైసెన్స్ కోసం ఆర్డిటి దరఖాస్తు చేసుకుంది. ఆ తర్వాత కేంద్ర హోంశాఖ అధికారులు అడిగిన నివేదికలన్నీ పంపారు. అయితే ఇంతవరకు స్పందన లేదు. ఆగస్టు రెండో వారంలో జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, రాష్ట్ర మంత్రులు ఢిల్లీకి వెళ్లి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను కలిసి ఆర్‌డిటి సమస్యను విన్నవించారు. అయితే ఇప్పటివరకు ఎఫ్ సి ఆర్ ఏ అనుమతుల విషయంలో కేంద్రం నుంచి ఎలాంటి ఆదేశాలు రాకపోవడం తో అనుమానాలకు, విమర్శలకు తావిస్తోంది.

